క్లుప్తంగా

ప్రతిభ కనబర్చిన విద్యార్థికి మంత్రి అభినందన



చెన్నకేశవగౌడ్‌కు స్వీటు తినిపిస్తున్న మంత్రి

సూర్యాపేటటౌన్ : జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో సూర్యాపేటకు చెందిన దేశగాని చెన్నకేశవగౌడ్ ఓబీసీ కేటగిరిలో ఆల్ ఇండియా 396వ ర్యాంకు సాధించాడు. ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అభినందించారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

పెన్‌పహాడ్ : మున్నూరుకాపుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని మున్నూరు కాపు యువక మండలి మండల అధ్యక్షుడు సాయిరి జగదీష్ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాపు బంధు ఏర్పాటు చేసి రూ. 10లక్షల ఆర్థికసాయం అందించాలన్నారు. అదే విధంగా బీసీ లోన్ రూ. లక్షలో కూడా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్, రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్‌గా అహ్మద్



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం (మదర్‌డెయిరీ) చైర్మన్‌గా చాకలిగూడేనికి చెందిన ఎండీ. అహ్మద్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామంలోని సంఘం కార్యాలయంలో ఎన్నికను నిర్వహించారు. అలాగే డైరెక్టర్లుగా కారింగుల సోమయ్య, సంపతి పున్నయ్య, మాగి స్వామి, పులకరం హుజూర్, కాంచాని సైదులు, రమావత్ లచ్చు, వాక యాదగిరి, తూటిపల్లి అంజయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పొట్టిపాక సైదులు, రైతులు పాల్గొన్నారు.

నేడు హరితోత్సవం

సూర్యాపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు హరితోత్సవం కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఇమాంపేట గ్రామంలో హరితహారంలో మొక్కలు నాటేందుకు తీసిన గుంతలను పరిశీలించి మాట్లాడారు. హరితోత్సవం కార్యక్రమంలో ప్రతి గ్రామ పంచాయతీలో 200 మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాముల ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి సునీల్‌కుమార్, రైతు సంఘం నాయకులు పుట్టా పుల్లారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ జిట్టబోయిన రమణ, మాజీ ఉప సర్పంచ్ జిట్టబోయిన కర్బాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జరిగే హరితోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ కతురోజు ఉమేష్ కోరారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో హరితోత్సవంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హరితోత్సవం సందర్భంగా గతంలో నాటిన మొక్కల సంరక్షణ పనులు చేపట్టడం, తెలంగాణకు హరితహారంలో మొక్కలు నాటడం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ ఉపేందర్‌రావు, ఏపీఓ ఉపేందర్, ఈసీ నగేష్, కార్యదర్శులు నెహ్రూనాయక్, అంజయ్య, మాగి నాగయ్య పాల్గొన్నారు.

నేడు కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈనెల 19న వరంగల్‌కు చెందిన మ్యాక్సీ విజన్ శరత్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే ఈ వైద్యపరీక్షలకు పెన్షనర్లు తమ హెల్త్ కార్డులు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

దరఖాస్తు తేదీ పొడిగించాలి

తుంగతుర్తి : బీసీలకు లక్ష రూపాయల సహాయ దరఖాస్తు తేదీని పొడిగించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. 14 కులవృత్తులతో పాటు మిగిలిన 122 కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థికసాయం కాకుండా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చివరి తేదీని జూన్ 20 నుంచి జూలై 10 వరకు పెంచాలని కోరారు. రైతు బంధుకు లేని నిబంధనలు బీసీ కుల వృత్తులకు ఎందుకు పెట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక రకాల ఉద్యమాలు అన్ని కుల వృత్తుల వారు చేశారని తెలిపారు. రాష్ట్రం వచ్చి 9 సంవత్సరాలు పూర్తవుతున్నా బీసీ కులాలకు ఏ కార్పొరేషన్ నుంచి కూడా ఒక్క రూపాయి ఇవ్వలేదని అన్నారు. ఉత్సవాల పేరుతో తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండడం లేదని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు రావడానికి 15 రోజులు పడుతుందని తెలిపారు.

కేసీఆర్‌తోనే ప్రతిఇంటికీ మంచినీరు



నూతనకల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



సూర్యాపేట రూరల్ : కేసారంలో ర్యాలీ తీస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



అర్వపల్లి : కుంచమర్తిలో మంచినీళ్ల పండుగలో పాల్గొన్న ఎంపీపీ రేణుక, సర్పంచ్ ఉపేంద్ర



తిరుమలగిరి: తొండలో మంచి నీటి దినోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ శాతవాహనరావు



పెన్‌పహాడ్ : జల్మాలకుంట తండాలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నూతనకల్ : రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఆదివారం చిల్పకుంట్ల గ్రామంలోని మిషన్ భగీరథ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఆవరణంలో నిర్వహించిన మంచినీళ్ల పండుగ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమైఖ్య పాలనలో బుక్కెడు మంచినీటి కోసం రాష్ట్ర ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారని ఆయన తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి మారుమూల తండాకు నీటిని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు, బతుకమ్మలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బతుకమ్మ నిర్వాహకులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేందర్‌రావు, ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్, పీడీ సుందరి కిరణ్‌కుమార్, సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం, సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, పన్నాల రమామల్లారెడ్డి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం మంచి నీళ్ల పండుగను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీళ్లు అందుతున్నాయని అన్నారు. తాటిపాముల గ్రామంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీఓ ఉమేష్‌చారి, సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్, ఎంపీటీసీ కె.ప్రవీణ్, కార్యదర్శి రాజు, తొండ గ్రామంలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ ఎస్.శాతవాహనరావు, కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,రాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీళ్లు అందించిన అపరభగీరథుడు సీఎం కేసీఆర్ అని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కేసారం గ్రామంలో మహిళలు, ప్రజాప్రతినిధులు జలబిందెలతో ర్యాలీ నిర్వహించి మంచినీళ్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, సర్పంచ్ మెంతబోయిన నాగయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్‌కుమార్, ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో మంచినీళ్ల పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కుంచమర్తిలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, కార్యదర్శి ఏ.రవీందర్‌రెడ్డి హాజరై పండుగను జరిపారు. అలాగే అర్వపల్లిలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, కార్యదర్శి మాగి నాగయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం బండరామారంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మంచి నీళ్ల పండుగలో పాల్గొని మాట్లాడారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ ట్యాంక్‌ల వద్ద ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీళ్లు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని సర్పంచ్ ధీరావత్ రేచల్‌నాగేందర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జల్మాలకుంట తండాలో మహిళలు, ప్రజాప్రతినిధులు ర్యాలీ తీసి మంచినీళ్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్, లక్ష్మణ్, కర్ణ, ప్రమీల, బోడు నాయక్, పంచాయతీ కార్యదర్శి రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : తెలంగాణ అవతరణ దినోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆదివారం మంచి నీటి పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీలు తీసి మిషన్ భగీరథ ట్యాంకుల వద్ద రంగు రంగుల ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చివ్వెంల : రాష్ట్రంలో ఇంటింటికీ మిషన్‌భగీరథతో స్వచ్ఛమైన నీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బి.చందుపట్ల గ్రామంలో ఇంటింటికీ మంచినీళ్ల పండుగ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిళ్ల క్రిష్ణ, ఎంపీఓ టి.గోపి తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికీ తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన మంచినీళ్ల పండగలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిప్పలపల్లి స్వప్న, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



నాగారంలో మంచినీళ్ల పండుగలో పాల్గొన్న ఎంపీపీ కూరం మణి



మద్దిరాల : చందుపట్ల గ్రామంలో ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ కస్తూరి రాణి శ్రీనివాస్‌రెడ్డి



చివ్వెంల: మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి



అర్వపల్లిలో..



తిరుమలగిరి : తాటిపాములలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



తుంగతుర్తి : బండరామారంలో మంచినీళ్ల పండుగలో పాల్గొన్న గ్రామస్తులు

24న తిరుమలగిరిలో ప్రగతి నివేదన సభ

నాగారం : తిరుమలగిరి మండల కేంద్రంలో ఈ నెల 24న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనే ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుమలగిరి పట్టణంలో జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, పాదిల రమేష్‌గౌడ్, చిల్లర చంద్రమౌళి, ముకుందారెడ్డి, కూరం వెంకన్న, యారాల నర్సింహారెడ్డి, యాదగిరి, నవీన్, శివశంకర్, మధు, పవన్, రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయాన్ని అందజేయాలి

మద్దిరాల : స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీని అందించి హ్యాట్రిక్ విజయాన్ని ఇవ్వాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 24న తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, వడ్డాణం మధుసూదన్, ఉపసర్పంచ్ మల్యాల సర్సయ్య, వెంకట్‌రెడ్డి, అశోక్, శివారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన



మాట్లాడుతున్న గొడిచర్ల సత్యనారాయణ

తుంగతుర్తి : కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ బాధ్యుడు గొడిచర్ల సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు కార్మిక సంక్షేమ బీమా పథకాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వపరంగా తనవంతుగా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ సహకారంతో భవన నిర్మాణ కార్మికులకు త్వరలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎనమల్ల సుశీల సామెల్, బీఆర్ఎస్ నాయకులు రాములు, రవికుమార్, సృజన్, శ్రీను, సుధాకర్, భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవంలో పాల్గొనాలి



మన్ కీ బాత్ వీక్షిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : ప్రధాని మోదీ పిలుపు మేరకు ఈ నెల 21న ప్రతి ఒక్కరూ 'ఒకే ప్రపంచం – ఒకే కుటుంబం' నినాదంతో యోగా దినోత్సవంలో పాల్గొనాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని పట్టణ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ప్రధాని మోదీ మన్ కీబాత్ కార్యక్రమాన్ని ఎల్‌ఈడీల ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజలకు వ్యక్తిగతంగా దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని మోదీ చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కాని మన్మథరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, చల్లమల్ల నరసింహ, పార్టీ మండల అధ్యక్షుడు వెన్న శశిధర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆరూరి శివ, జిల్లా నాయకులు పోలగాని ధనుంజయ్‌గౌడ్, సోషల్ మీడియా పార్లమెంట్ కో కన్వీనర్ కొప్పుల క్రాంతి రెడ్డి, మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షుడు షేక్ సలీం పాషా, పట్టణ నాయకులు దాసరి వెంకన్న యాదవ్, బొజ్జ పరశురాములు, సంగు సాయికృష్ణ, పంతంగి సాలయ్య, రాగం విజయ యాదవ్, మోదాల విజయ్, జోగం సాయి, వలపట్ల మహేష్, లకావత్ వీరన్న, తోట లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

జిల్లా మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూర్(ఎస్) : ఈ నెల 24న సూర్యాపేటలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం 8వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పీవైఎల్ జిల్లా నాయకుడు వీరబోయిన రమేష్ అన్నారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువకులను మోసం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు బండి రవి, సుధగాని వెంకన్న, కుంట రవి, గోపాల్, శంకర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బాటసారులకు, పేదలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

భానుపురి : జ్యేష్ఠ అమావాస్య చాలా పవిత్రమైన రోజు కావడంతో వాసవీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బాటసారులకు, పేదలకు అన్నదానం చేస్తున్నట్లు వాసవీ యూత్ క్లబ్ అధ్యక్షుడు యామా సంతోష్, జెడ్‌సీ గుమ్మడవెల్లి శ్యామ్ సుందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో సుమారు 300 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఆరు నెలల నుంచి వాసవీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెలా అమావాస్య రోజున దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అమావాస్య రోజున అన్నదానం చేస్తే విశేష ఫలితం కలుగుతుందని పురాణాల్లో చెప్పబడిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఐపీసీ సభ్యులు గుండా శ్రీధర్, గుండా శ్రీదేవి, మురళి, రీజనల్ చైర్మన్లు కలకోట లక్ష్మయ్య, బిక్కుమళ్ల కృష్ణ, శభరినాథ్, పబ్బతి వేణుమాధవ్, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ బెలిదె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మరణాలపై న్యాయవిచారణ జరిపించాలి

దురాజ్‌పల్లి : బాసరలోని ఆర్జీయూకేటీ ఐఐఐటీ యూనివర్సిటీలో విద్యార్థుల ఆత్మహత్యలపై న్యాయ విచారణ జరిపించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య పట్టణ కార్యదర్శి డి.నరేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాసర ఐఐఐటీలో అవినీతితోపాటు విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతుంటే ఆ జిల్లా మంత్రి, కలెక్టర్ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. కళాశాలలో దీపిక ఘటన మరువకముందే మరో విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడడం అనుమానాలకు దారితీస్తుందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు బూర సైదులు, సంఘ నాయకులు ఐతగాని కామేష్, వాడపల్లి గోపి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదు

నూతనకల్ : కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం తగదని, అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చిల్పకుంట్లలో మిషన్ భగీరథ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్ద నిర్వహిస్తున్న ఉత్సవాలకు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ వస్తున్నారని ముందస్తుగా వివిధ పార్టీల నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడం సమంజసం కాదని వారు అన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడం కోసమే దశాబ్ది ఉత్సవాలని విమర్శించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నాగారం: ఈటూరుకు చెందిన వంగూరి ఉప్పలమ్మ, బోడ ఎల్లయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

యోగా సాధనతో మానసిక ప్రశాంతత



యోగాసనాలు వేస్తున్న పట్టణ ప్రజలు

భానుపురి : నిత్యం యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తోందని తెలంగాణ యోగా ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ప్రసాద్ అన్నారు. ఈ నెల 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సూర్యాపేటలోని చాడ పాపిరెడ్డి యోగా కేంద్రంలో ప్రత్యేక యోగా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో ఆధ్యాత్మికత కూడా పెంపొందుతుందన్నారు. అనంతరం తెలంగాణ యోగా ప్రచార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన పాపిరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంత్ నిరంకారీ నిర్వాహకురాలు కడారి సరళ, భారతి, వి.లింగయ్య, ముప్పారపు నాగేశ్వరావు, భాస్కరాచారి, సుధాకర్, సుదర్శన్ రెడ్డి, బాణాల శ్రీనివాస్, పి వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, గోరంట్ల శ్రీనివాస్, శ్రీనివాస్, రజిత, మమత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



చిల్పకుంట్లలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు



గుండెపురిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్

నూతనకల్ : చిల్పకుంట్లలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను నిర్మించడానికి పేదలకు ఇంటి నిర్మాణం కోసం పంపిణీ చేసిన స్థలాలను అప్పగించామని అన్నారు. గ్రామానికి నిరంతరం మంచినీటిని సరఫరా చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకపోవడంతో మంచినీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని తెలిపారు. గ్రామానికి నిరంతరం మంచినీటిని సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కందాల శంకర్‌రెడ్డి, పెద్దింటి రంగారెడ్డి, బొజ్జ శ్రీనివాస్, మున్నా అశోక్, పోలెపాక నగేష్, పులుసు సైదులు, తొట్ల లింగయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

తిరుమలగిరి : మన సంస్కృతి, సంప్రదాయాలను తెలిపేవే పండుగలని, ఆధ్యాత్మికత ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందని తుంగతుర్తి శాసన సభ్యుడు గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఆదివారం గుండెపురి గ్రామంలో కంఠమహేశ్వర స్వామి పండగకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, నర్సింహారెడ్డి, పాలకుర్తి శ్రీకాంత్, సందీప్, రవీందర్, యాకూబ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలకు విరాళం



విరాళం అందజేస్తున్న కడియం రామచంద్రయ్య

నాగారం : నాగారం మండల కేంద్రంలో త్వరలో జరిగే శ్రీ కంఠ మహేశ్వరస్వామి కల్యాణ ఉత్సవాలకు బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య ఆదివారం రూ.25,000 విరాళం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పేరాల పూలమ్మ, మొల్కపురి చిరంజీవి, కడారి సుజాత, నాగు వెంకన్న, అనంతుల సోమేష్‌గౌడ్, మంగదుడ్ల రమేష్, వంగూరి మహేష్, బొబ్బలి కిరణ్, బాలగాని మురళి, అంజయ్య, వెంకటయ్య, ముత్తయ్య, మల్లయ్య, వెంకన్న, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కిరాణం అసోసియేషన్ ప్రమాణ స్వీకారం



భాస్కర్‌ను సన్మానిస్తున్న సభ్యులు

తిరుమలగిరి : తిరుమలగిరి కిరాణం వెల్ఫేర్ మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని మండల కేంద్రంలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నూతన పాలక వర్గంతో రైస్ మిల్లర్స్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా గుండా భాస్కర్, ఉపాధ్యక్షులుగా బుస్సా శ్రీనివాస్, గుండా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఉపేందర్, కోశాధికారిగా వరప్రసాద్, గౌరవ అధ్యక్షులుగా బుక్కా లక్ష్మయ్య, ఇమ్మడి సోమనర్సయ్య, సహాయ కార్యదర్శులుగా ఇమ్మడి శ్రీనివాస్, గుండా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కె.రమేష్, రాజు, శంకర్, యాకాచారి, రాంబాబు ప్రమాణ స్వీకారం చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నాగారం : సీఎం సహాయనిధిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరిలో ఈటూరు గ్రామానికి చెందిన గండమల్ల అఖిలకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.24,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసి మాట్లాడారు. పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లర చంద్రమౌళి, గొడిశాల యాదగిరి, జక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.